క్లుప్తంగా

జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

ఆదిలాబాద్: జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఏసీఎల్ క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. జిల్లాలో ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారని, ఏసీఎల్ వంటి క్రికెట్ పోటీలను నిర్వహించడం ద్వారా ఎంతో మంది నైపుణ్యగల క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని గొప్ప క్రికెటర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్, పరమేశ్వర్, శ్రీను, జగదీష్ పాల్గొన్నారు.

108లో ప్రసవం

బోథ్: మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన సంధ్య అనే మహిళ 108లో మగబిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే నాగాపూర్ గ్రామానికి చెందిన సంధ్యకు శనివారం అర్ధ రాత్రి ప్రాంతంలో పురిటినొప్పులు మొదలయ్యాయి. దీంతో ఆమె భర్త రమేశ్ 108కు ఫోన్ చేశాడు. అంబులెన్స్‌లో బోథ్‌లోని సీహెచ్‌సీ ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో కుచులాపూర్ గ్రామం వద్ద పురుటినొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో 108 సిబ్బంది ఈఆర్‌సీపీ వైద్యురాలు స్మితకు సమాచారం అందించారు. వైద్యురాలు స్మిత సూచన మేరకు.. 108 సిబ్బంది ఈఎంటీ భిక్కు గోపి, పైలట్ సంతోష్‌లు ప్రసవం చేశారు. మహిళ మగబిడ్డకు జన్మనిచ్చింది. వెంటనే తల్లీబిడ్డలను బోథ్ సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు పేర్కొన్నారు.

వంద శాతం కుటుంబసర్వే పూర్తి

తలమడుగు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే మండలంలో వంద శాతం పూర్తయిందని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు శనివారం ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. అదేవిధంగా డాటా ఎంట్రీ కోసం 22 కంప్యూటర్ల ఆపరేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీవో సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఓటరు నమోదుపై ఆరా తీస్తున్న తహసీల్దార్

బేల: 18 ఏళ్లు నిండిన యువత ఓటరు నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ కొట్నాక రఘునాథ్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు సిర్సన్న గ్రామంలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదును ఆయన పరిశీలించారు. బూత్ లెవల్ అధికారుల నుంచి ఓటరు నమోదు దరఖాస్తులపై ఆరా తీశారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ సిడాం వామన్‌రావు, తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న పతంగే బ్రహ్మానంద్

బజార్‌హత్నూర్: స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతీ గ్రామంలో బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సీట్లన్నింటిని క్లీన్‌స్వీప్ చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, అల్కే గణేష్, కేవల్‌సింగ్, ఉత్తం, కొత్త శంకర్, గజానంద్, నానం రమణ, నంది నర్సయ్య, వినాయక్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన అవసరం

ఇచ్చోడ: ప్రతీ విద్యార్థికి వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ యశోద అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రత్యేకంగా నవంబర్ 14 న బాలల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య పాఠశాలలను రూపకల్పన చేశారని తెలిపారు. రక్తహీనతతో బాధపడే విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. సఖీ సెంటర్ నిర్వాహకురాలు సరస్వతి టోల్ ఫ్రీ నంబర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి మల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బజార్‌హత్నూర్: బోథ్ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని టెంబి గ్రామపంచాయతీ పరిధిలోని చినుమియతండా గ్రామంలో పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాలు గడిచిన బోథ్ నియోజకవర్గంలో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కూడా లేదన్నారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం రాజులగూడ, రతన్‌గూడ, హర్కాయి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమ రాంరెడ్డి, బీఆర్ఎస్ కన్వీనర్ కానిందే రాజారాం, డుబ్బుల చంద్ర శేఖర్, కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ సజన్, కై లాస్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

నేరడిగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రోత్సాహకాలతో అభివృద్ధి చెందాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన పీఎం విశ్వకర్మ సర్టిఫికెట్లను అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. రాజురా గ్రామానికి చెందిన దయానంద్‌కు రూ.60వేలు, బోథ్ మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన ఓస దీపికకు రూ.14వేలు, హారికకు రూ.19,500, దేవ్‌రావుకు రూ.19,500 చెక్కులు పంపిణీ చేశారు.

పరామర్శ..

ఇచ్చోడ: మండలంలోని బోరిగామ గ్రామంలో శనివారం గుడురు రాజేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం రాజేశ్వర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటరు జాబితా సరిచూసుకోవాలి



ఓటర్ జాబితా ప్రదర్శిస్తున్న డిప్యూటీ తహసీల్దార్

తాంసి: గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ఓటర్లు సరి చూసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ గణేష్ జాదవ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44వ పోలింగ్ కేంద్రంతో పాటు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులకు అవకాశం ఉందన్నారు. వారి వెంట జూనియర్ అసిస్టెంట్ రాఘవ, సిబ్బంది ఉన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన

బోథ్: మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి బోథ్ మండల ఓటరు జాబితాను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలో ప్రదర్శించినట్లు ఎలక్షన్ డీటీ సూరజ్ తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు.

డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్: బేల మండల కేంద్రంలో డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు శనివారం ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనెల 26న నిర్వహించే డిగ్రీ సెమిస్టర్ (1,3,5) పరీక్షలను బేల మండల కేంద్రంలో నిర్వహించాలని కోరారు. బేలలో ఉన్నటువంటి డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి పరీక్ష కేంద్రాన్ని బేలలో ఏర్పాటు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రేసు మనోజ్ రెడ్డి, నార్లవర్ అజయ్, గుంజే వార్ మహేశ్, నాకపురే తరుణ్ పాల్గొన్నారు

అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

● డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి



మాట్లాడుతున్న అడ్డి భోజారెడ్డి

కైలాస్‌నగర్: పదేళ్ల పాలనలో ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయని బీఆర్ఎస్ నాయకులు, అభివృద్ధిని చూసి ఓర్వలేకే సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న తీరుపై మండిపడ్డారు. వందలాది మంది యువకుల త్యాగాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జిల్లాలో రూ.1227 కోట్లతో నిర్మించిన కోర్ట, చనక బ్యారేజీ ద్వారా ఒక్క ఎకరాకైన నీళ్లిచ్చిరా అని ప్రశ్నించారు. సమగ్ర కుల గణనతో బీసీలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే తప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, కుంభకోణాలపై విచారణ జరిపించి జైళ్లు నింపే కార్యక్రమాన్ని త్వరలో తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు గిమ్మ సంతోష్, మునిగెల విఠల్, తదితరులు పాల్గొన్నారు.

‘సింహగర్జన’ విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తాంసి: డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాల సంఘం జిల్లా కోశాధికారి గంపల ప్రభాకర్ కోరారు. శనివారం భీంపూర్ మండలంలోని నిపానిలో సంఘం నాయకులతో కలిసి సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్, స్వామి, వెంకట్, ఎర్ర ప్రశాంత్, గ్రామస్తులు సంజీవ్, సుదర్శన్, పంజాబ్, ప్రమోద్, రమేశ్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

నేరడిగొండ: ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని హెచ్ఈవో రవీందర్ రెడ్డి అన్నారు. నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలతో పాటు తర్నం(బి) గ్రామాల్లో వేర్వేరుగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆశ్రమోన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థినిల రక్త నమూనాలు సేకరించారు. అనంతరం తర్నం గ్రామంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు గంగామణి, శ్యామల లలిత, హాస్టల్ ఏఎన్ఎం సేవంత, ఆశ కార్యకర్త అనురాధ పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

బజార్‌హత్నూర్: సత్యసాయిబాబా జయంతి సందర్భంగా గుర్రాలతండా గ్రామానికి చెందిన నానక్ సింగ్ శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూమన్న, ఉపాధ్యాయులు భగత్ బాపురావ్, శ్రీనివాస్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు ఎన్నికల వర్క్‌షాప్

ఇచ్చోడ: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి కార్యకర్తలు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

నూతన కార్యవర్గం

తాంసి: భీంపూర్ మండల టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వి.చింతామన్, ప్రధాన కార్యదర్శిగా కె.రాజు, ఉపాధ్యక్షుడిగా ఉపేందర్, కోశాధికారిగా అశోక్, మహిళా ఉపాధ్యక్షురాలిగా భారతి, కార్యదర్శులుగా పోచ్చన్న, శ్రీకాంత్, తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎనికైన సభ్యులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని జెడ్పీఎస్ఎస్ చాంద(టి) పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ రాజేశ్ తెలిపారు. ఈమేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పండరీనాథ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

అలరించిన ఫుడ్‌ఫెస్టివల్



ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ అలరించింది. శనివారం విద్యార్థులు వివిధ రకాల తయారీ విధానం గురించి వివరించారు. ఎలాంటి ఆహారం తినాలి, ఎలాంటి ఆహారం ఆరోగ్యానికి మంచిది, పౌష్టికాహారం ఎలా ఉంటుంది అనే అంశాలు తెలియజేశారు. ఉత్తమ వంటకాలకు అధ్యాపకులు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులను అభినందించారు. ఎంఈవో ఆశన్న, హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

నార్నూర్: గాదిగూడ మండలంలోని పర్సవాడ(కె) గ్రామంలో డీపీఆర్వో ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఏడాది ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మంచి పాలన అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాజాత కోఆర్డినేటర్ ఆత్రం గోవిందరావు, రాథోడ్ శంకర్, గేడం ఆసీస్, కుమ్రా నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు



సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

బోథ్: మహారాష్ట్రలో శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అత్యధికంగా అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందిన సందర్భంగా మండల నాయకులు సంబురాలు జరుపుకున్నారు. సొనాల గ్రామంలో నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. టపాసులు పేల్చారు. మండల కన్వీనర్ బోరె రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో సంబురాలు జరుపుకున్నారు. టపాసులు పేలుస్తూ స్వీట్లు పంచి పెట్టారు. రాష్ట్ర నాయకులు రితేశ్ రాథోడ్, శ్రీరాంనాయక్, కొండేరి రమేశ్, జగన్, బాలాజీ, బొడ్డు కిరణ్, సతీశ్, రాజేశ్వర్, శ్రీకాంత్, రమేశ్, ధన్‌లాల్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం ఇంద్రవెల్లి బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, ఆర్క ఖమ్ము, మారుతి దేవ్‌పూజే, కనక తుకారం, ముండే రాజేశ్వర్, దిలీప్ మోరే, ముండే సాయినందన్, రాథోడ్ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

కిన్వట్ అసెంబ్లీ ఫలితాలపై ఆసక్తి

● ఎమ్మెల్యేగా గెలుపొందిన కేరం భీంరావుకు బోథ్‌తో సంబంధాలు



భీంరావును సన్మానిస్తున్న ఆదిలాబాద్ ఎంపీ నగేశ్

ఇచ్చోడ: బోథ్ నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న కిన్వట్ అసెంబ్లీ ఫలితాలపై శనివారం బోథ్ ప్రజలు ఆసక్తి చూపారు. కిన్వట్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కేరం భీంరావు విజయం సాధించి వరుసగా రెండుసార్లు బీజేపీ జెండా ఎగురవేశారు. మహారాష్ట్రలోని కిన్వట్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బోథ్ ప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసారు. గతంలో కిన్వట్, బోథ్ ప్రాంతాలు కలిసి ఉండేవి. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన నేటి వరకు బోథ్, కిన్వట్ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన కేరం భీంరావు సొంత గ్రామం పాటోదా బోథ్ నియోజకవర్గంలోని తెలంగాణ సరిహద్దుకు దగ్గరగా ఉంటుంది. ఎన్‌సీపీ అభ్యర్థి ప్రదీప్ నాయక్ గ్రామం దహిలితండా కూడా సరిహద్దులో 20 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దీంతో అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పట్ల ఇక్కడి ప్రాంత ప్రజలు ఆసక్తి కనబరిచారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యాధికారి

ఆదిలాబాద్‌రూరల్: గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి సర్ఫారాజ్ అన్నారు. శనివారం మండలంలోని పిప్పల్‌ధరి సబ్ సెంటర్ పరిధిలోని అసోదా, బొప్పాపూర్ గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు పంపిణీ చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ ఇంజక్షన్లు ఇచ్చారు. ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. సిబ్బంది ముయ్యాల మోతి, పవర్ ప్రేంసింగ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

బోథ్: మండలంలోని మర్లపెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 106 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, ఇద్దరు విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. అనంతరం విద్యార్థులకు రక్త నమూనాలను సేకరించారు. హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కె వైద్యాధికారి వీణా సాగర్, ఆప్తాల్మిక్ అధికారి భాస్కర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో పూల మొక్కలు

ఉట్నూర్‌రూరల్: అన్నిరకాల పూల, అలంకరణ, గిఫ్ట్ మొక్కలు తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయని మొక్కలు కావాల్సిన వారు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఉన్న నర్సరీని సందర్శించాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి సందీప్ కోరారు. ఇటీవల జిల్లా కలెక్టర్, పీవో చేతుల మీదుగా నర్సరీని ప్రారంభించడం జరిగిందన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని గుట్టపక్కతండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సక్కుర్వాల్ సరిత శుక్రవారం మృతి చెందింది. కాగా శనివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ పరామర్శించారు.

● బోథ్ మండలంలోని కోట(కె) గ్రామానికి చెందిన కారోబార్ చాకోటే బాపూరావ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి శనివారం పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రహదారికి మరమ్మతు

బోథ్: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం కార్యాలయం ముందు నీటి కుంట ఏర్పడి బురదమయంగా మారింది. దీంతో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు కార్యాలయంలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గమనించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు వైద్య సురేశ్, చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఉచితంగా మొరం వేయించి, జేసీబీతో చదును చేయించారు.

కంప్యూటర్ బహూకరణ

నేరడిగొండ: సీనియర్ రీసెర్చ్ సైంటిస్ట్ అజయ్‌రెడ్డి తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా తేజాపూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు శనివారం కంప్యూటర్‌ను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, పాఠశాల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలో ప్రతియేటా విద్యావలంటీర్ల నియామకంతో పాటు స్కావెంజర్ కోసం లక్షల రూపాయలు గ్రామాభివృద్ధి కమిటీ ద్వారా అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం పాఠశాల యాజమాన్యం కంప్యూటర్ అందజేసిన దాతను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి

తాంసి: మండలంలోని పొన్నారి ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ.. గ్రామస్తులు శనివారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో ప్రస్తుతం 77 మంది విద్యార్థులు చదువుతున్నారని వారికి ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని అన్నారు. సరిపడా ఉపాధ్యాయుల్ని కేటాయించాలని డీఈవో కార్యాలయ సూపరిటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీలు రఘు, రమణ, గ్రామపెద్దలు చంద్రన్న, లక్ష్మీపతి పాల్గొన్నారు.

జాగ్రత్తగా ఉండాలి

నార్నూర్: వసతిగృహాల్లోని విద్యార్థులు చలికాలం జాగ్రత్తగా ఉండాలని, వేడినీళ్లతో స్నానం చేయాలని తహసీల్దార్ జాడి రాజలింగు, ఎంపీడీవో జవహర్ అన్నారు. ఈసందర్భంగా శనివారం మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత వార్డెన్‌దేనని అన్నారు. వేడి నీళ్లతో స్నానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త పింఛన్ మంజూరు చేయాలి

తాంసి: కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు కొత్త పింఛన్ మంజూరు చేయాలని దివ్యాంగుల కమిటీ మండల అధ్యక్షుడు పొచ్చన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్‌ను గత జనవరి నుంచి అమలు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు సతీష్, తోకల సత్యనారాయణ, ఆశన్న, గంగారం, అనుసూయ, పర్దానా పాల్గొన్నారు.